నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం | 28 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ఆహ్వానం



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :**
బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో జరుగుతున్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ఆలయ కమిటి సభ్యులు ఆహ్వానించారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని ఆమె నివాసంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే విశేష సేవలు ఇతర ధార్మిక కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి వివరించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ కేశవరావు, సభ్యులు కళ్యాణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్ల మరమ్మతు పనులను
## వేగవంతం చేయండి
**కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**
నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అన్ని డివిజన్లో చేపడుతున్న రోడ్ల మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 23వ డివిజన్ పోలేరమ్మ చెట్టు సెంటర్, బ్యాంకు కాలనీ, అనగుంట ప్రాంతాలలో కమిషనర్ గురువారం పర్యటించారు. డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో రోడ్లపై గుంతలు, పాట్ హొల్స్ గుర్తించిన కమిషనర్ వెంటనే సరి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్డుపై ఉన్న భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించేందుకు సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్‌ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. రోడ్డుపై ఉన్న ఉపయోగంలో లేని వాహనం పోలిసుల సహాయంతో తొలగించాల్సిందిగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. రోడ్డుని ఆక్రమించి నిర్మించిన ర్యాంపును తొలగించాల్సిందిగా..

-మిగతా 2లో

**జాప్ నూతన రాష్ట్ర కమిటీ (2025-26) ఎన్నిక** 5లో

- ప్రతి ఏటా వర్షాకాలంలో తప్పని తిప్పలు
- రోజురోజుకీ పెచ్చులూడుతున్న స్లాబ్
- ప్రమాదం మాటున పాఠకులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

## శిథిలావస్థలో.. మర్రిపాడు గ్రంథాలయం




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

**గ్రంథాలయాలు విద్యార్థులకు, యువతకు విజ్ఞాన కేంద్రాలు అని చెప్పే అధికారులు, పాలకులు వాటి బాగోగుల విషయంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని చెప్పడానికి ఇదొక నిదర్శనం. ఆ గ్రంథాలయ భవనాన్ని నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ శిథిలావస్థకు చేరినా.. పట్టించుకోకపోవడం దారుణం. చివరికి ఆ పాఠకులు రోజు రోజుకి స్లాబ్ హెచ్చూడుతున్నప్పటికీ ప్రమాదం మాటున గడపాల్సిన పరిస్థితి నెలకొంది. అదే మండల కేంద్రమైన మర్రిపాడులో ఉన్న శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం. వివరాల్లోకి వెళ్తే..**

మర్రిపాడులోని గ్రంథాలయం 1986వ సంవత్సరంలో నిర్మించడం జరిగింది. అప్పటి నుండి విద్యార్థులకు, యువతకు ఇదొక విజ్ఞాన కేంద్రంగా మారింది. నిత్యం పత్రికలతో.. నవలలతో.. పలు పుస్తకాలతో ఎంతగానో పాఠకులకు ఉపయోగపడింది. ఈ గ్రంథాలయం పరిధిలో దాదాపుగా వెయ్యికి పైగా సభ్యత్వాలు ఉన్నాయి. అంతేకాకుండా నిత్యం చుట్టుపక్కల గ్రామాల పాఠకులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే నేడు ఆ గ్రంథాలయం శిథిలావస్థకు చేరింది. రోజురోజుకి స్లాబ్ పెచ్చులూడి ప్రమాదకరాన్ని తలపిస్తోంది. ఉన్నతాధికారులకు తెలియజేసినప్పటికీ.. పట్టించుకున్న పాపానపోవడం లేదు. ఆ గ్రంథాలయం కిటికీలు, తలుపులు కూడా సరిగ్గా లేకపోవడంతో పరదా పట్టలతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో పాఠకులు, విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గదులు రెండు కారుతుండటంతో పుస్తకాలు కూడా తడిసి ముద్దవుతున్నాయని, గ్రంథాలయ అధికారి తగు జాగ్రత్తలు వహించక తప్పడం లేదు. మండలం మొత్తం మీద ఏకైక గ్రంథాలయం ఇదే. అందువల్ల వందలాది మంది విద్యార్థులు, యువత


స్లాబ్ పెచ్చులూడి ప్రమాదకరంగా మారిన వైనం

-మిగతా 2లో

## ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచండి

**విద్యార్థులకు స్టేషనరీ అందించిన మేయర్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**
మార్చి 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలలో నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆకాంక్షించారు. కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్‌లో నగరపాలక సంస్థ మున్సిపల్ జూనియర్ కళాశాలల విద్యార్థులు 284 మందికి పరీక్షలకు అవసరమైన స్టేషనరీ సామాగ్రిని మేయర్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలను విజయవంతంగా ముగించాలని సూచించారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా మున్సిపల్ కళాశాలల విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి నెల్లూరు నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకురావాలని మేయర్ ఆకాంక్షించారు.

- బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక చేయూత
- పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**
బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలో 'ప్రధానమంత్రి అను సూచిత్ జాతి అభ్యుదయ యోజన' పథకం ద్వారా ఎంపికైన 16 మంది ఎస్సీ సోదర సోదరీమణులకు రూ.35 లక్షల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. సామాజికంగా వెనుకబడ్డ ఎస్సీ సోదర సోదరీమణులను ఆర్థికంగా ఆదుకునేందుకు

-మిగతా 2లో

# రంజాన్ మాసంకు పటిష్టమైన ఏర్పాట్లు చేయండి

## లైటింగ్ ఏర్పాటుతోపాటు పారిశుధ్యాన్ని మెరుగుపరచండి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మార్చి 2 నుంచి రంజాన్ నెల ప్రారంభమవుతున్న నేపథ్యం లో కార్పొరేషన్ అధికారులు అన్ని మసీదుల వద్ద పారిశు ద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడంతో పాటు, వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన నెల్లూరు కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ వై ఓ నందన్ కు ఫోన్ చేసి తగిన సూచనలు జారీ చేశారు. మసీదుల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను ఏర్పాటు చేయాలని, నమాజ్ ల కోసం వచ్చే ముస్లిం సోదరులు ఎలాంటి ఇబ్బందులు పడకుం డా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అక్కడ క్కడ లైటింగ్ ఇబ్బందులు ఉన్నాయని వాటి పైన కూడా దృష్టి సారించాలన్నారు. అనంతరం ఆయన రంజాన్ నెలకు సంబంధించి నెల్లూరు నగర డీఎస్పీ సింధుప్రియతో ఫోన్‌లో మాట్లాడు తూ.. ముస్లిం సోదరులు తెల్లవారుజామున మూడు గంటల నుంచి మసీదులకు నమాజ్ ల కోసం వెళ్తుంటారని, అలాగే రాత్రి 11 వరకు కూడా నమాజ్‌లు ఉంటాయని, వారికి ఇబ్బం దులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# శిథిలావస్థలో మర్రిపాడు గ్రంథాలయం

(మొదటి పేజీ తరువాయి)



ఖాళీ సమయాల్లో ఈ గ్రంథాలయాన్ని ఆశ్రయిస్తూ విజ్ఞా నాన్ని పెంపొందించుకుంటున్నా రు. అటువంటి తరుణంలో భవన పు గదులు శిథిలావస్థకు చేరడం తో పాఠకులను పట్టించుకునే నాథుడే లేడా అని ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా ఈ గ్రంథాలయానికి లైబ్రేరియన్ కూడా లేకపోవడంతో ఇంచార్జ్ లైబ్రేరియన్ విధులు నిర్వ హిస్తున్నారు. ఈ ఇంచార్జ్ లైబ్రేరి యన్ మూడు సంవత్సరాల నుంచి ఉంటున్నా రు. బహుశా ఈ భవనాన్ని చూసి రెగ్యులర్‌గా వచ్చే అధికారి వెనకంజ వేస్తున్నా రని చెప్పవచ్చు. అది కూడా గ్రంథాలయాన్ని వారానికి బుధ, గురువారాల్లో మాత్రమే తీస్తున్నారు. మిగతా రోజుల్లో ఈ గ్రంథాలయం మూతపడాల్సిందే. సంబంధిత అధికారులు కానీ.. పాలకులు కానీ పట్టించుకుని గ్రంథాల యానికి నూతన భవనాన్ని ఏర్పాటు చేయడం తో పాటు రెగ్యులర్ లైబ్రేరియన్ కూడా నియమించాలని అటు పాఠకులు.. ఇటు విద్యార్థులు, యువత కోరుతున్నారు.

### వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు



నారాయణరావు,
ఇన్చార్జి లైబ్రేరియన్,

మర్రిపాడు గ్రంథాలయం శిథిలావస్థకు చేరిన విష యం వాస్తవ మే. రోజురో జుకీ పెచ్చు లూడి ప్రమా దాన్ని తలపి స్తోంది. దీంతో పాఠకులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. వర్షా కాలంలో భవనం కారుతుండటంతో చా లా ఇబ్బందికరంగా ఉంది. ఉన్నతాధికా రులతో పాటు పాలకులు కూడా పట్టించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

అలాగే భవన నిర్మాణం జరిగినప్పుడు సిబ్బంది పర్యవేక్షణ సరిగా జరగడం లేదని టౌన్ ప్లానింగ్ సిబ్బంది మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది అందరూ వారికి కేటాయించిన విధులలో క్రమశిక్షణ పాటిస్తూ ఫీల్డ్ సిబ్బంది అందరూ వారి వారి సచివాలయ పరిధిలో క్షుణ్ణంగా తిరిగి, వారు చేయవలసిన విధులను క్రమశిక్షణ, నిబద్ధతతో నిర్వహించాలని సచివాలయ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకు కాలనీలోని పార్కు లోపల నిరుపయోగంగా ఉన్న భవనా న్ని ఉపయోగంలోకి తీసుకుని వచ్చి అద్దె భవనంలో వున్న సచివాలయాన్ని నిరుపయోగంగా ఉన్న భవనంలోకి వెంటనే మార్పు చేయవలసినదిగా సూచించారు. అలాగే ఆ భవనానికి కావలసిన ఎలక్ట్రికల్, ఫర్నిచర్, సదు పాయాలు వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త వాహనములు రోజుకు ఐదు ట్రిప్పులు తిరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలకు పన్నులు విధించి వారిచేతే ఖాళీ స్థలాలు శుభ్రంగా ఉంచుకొనునట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకు కాలనీ వద్ద వాటర్ ట్యాంక్‌ను పరిశీలించి నీటి సరఫరా, నీటి నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనగుంట వద్ద కాలువ పగలగొట్టి ప్లాట్లకు దారిని ఏర్పాటు చేసుకున్న సంబంధిత యజమాని చేత తిరిగి నిర్మాణం చేయించాలని, లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మేజరు డ్రైన్‌పై శిథిలావస్థలో ఉన్న కల్వర్టు తిరిగి నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనగుంట వద్ద నిర్మాణంలో ఉన్న భవనానికి ప్లాన్ మంజూరు చేశారా.. లేదా.. లేనిపక్షంలో సీవో, పీఓ, ఛార్జ్



షీట్లు ఇచ్చారా.. లేదా.. అని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని వివరణ కోరారు. అనంతరం స్థానిక రామ్మూర్తి నగర్ అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శిం చారు. క్యాంటీన్లో ప్రజలకు అందిస్తున్న ఆహార నాణ్యతను తనిఖీ చేసి కమిషనర్ ప్రత్యక్షంగా అల్పాహారం తిని చూశారు. టోకెన్ విధానం ద్వారానే ప్రజలకు ఆహారాన్ని అందించాలని సూచించారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసులరెడ్డి, సూపరింటెం డెంట్ ఇంజనీర్ రామ్మోహన్‌రావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ శేషగిరిరావు, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, అడిషనల్ డేట్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రసాదు, ముజాహిద్దీన్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, సర్వేయర్ కామేశ్వరరావు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మాది మాటల ప్రభుత్వం కాదు

# చేతల ప్రభుత్వం




(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంలోని కూటమి ప్రభుత్వ సహకారంతో రాష్ట ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ.. మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని ఆచరణలో నిరూపిస్తున్నారని ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కొనియాడారు. స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ నాగరాజ కుమారి, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టీడీపీ మండల నాయకులు ఇంతా మల్లారెడ్డి, బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, రావెళ్ల వీరేంద్ర నాయుడు, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డిలతో పాటు నియోజకవర్గ పరిధిలోని వెలుగు సీసీలు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఫిరోజ్ ఖాన్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మానవ హక్కుల పరిరక్షణ కోసం చిత్త శుద్ధితో పనిచేస్తానని ఇంటర్నేషనల్ హ్యూ మన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ (ఐహెచ్‌ఆర్పీసీ) హ్యూమన్ రైట్స్ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్ వెల్లడించారు. ఐహెచ్ ఆర్పీసీ హ్యూమన్ రైట్స్ విభాగానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పఠాన్ ఫిరోజ్ ఖాన్‌ను నియమిస్తూ, కమిషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ హెచ్‌ఎండి ముజాహిద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తనను హ్యూమన్ రైట్స్ విభాగానికి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిన కమిషన్ ఫౌండర్ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలు, అసమానతల నిర్మూలనకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలి పారు. మానవ హక్కులను పరిరక్షిస్తానని, ప్రజలకి మానవ హక్కులపై అవగాహన తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## కుష్టు వ్యాధిపై సమీక్ష సమావేశం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా కుష్టు ఎయిడ్స్, టీబి అధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదరవలీ కుష్టు వ్యాధిపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో కుష్టు శాఖకు సంబంధించిన డాక్టర్ సిహెచ్.సురేంద్రబాబు, డిఎన్‌ఎమ్‌ఓ, ఫిజియోథెరపిలు నరసింహులు, మల్లమ్మ, ప్రసాదాచారి ఇతర డిపిఎంలో పాల్గొన్నారు. సమావేశంలో ఫిబ్రవరిలో జరిగిన పురోగ తిని సమీక్షించారు. ఇటీవల జరిగిన ఎల్సిడిసి ప్రోగ్రాంలో 28 మంది కొత్త వ్యాధిగ్రస్తులను కనుగొన్నారని తెలియజేశారు. వారికి మందులు కూడా సకాలంలో అందించడం జరిగిందని, ఇంకను పీహెచ్సీ పరిధిలో మిగిలి ఉన్న అనుమానిత కేసులను సత్వరం పరీక్షించి క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్రతి నెల పీహెచ్ పరిధిలో డిపిఎమ్‌ఆర్ క్యాంపును జరిగే టట్లు చూడాలని ఆదేశించారు. అంగవైకల్యం ఉన్న కేసులను శస్త్ర చికిత్స లకు ఎలిజిబిలిటీ ఉన్నట్లయితే వాటిని డిఎఫ్‌ఐటికి పంపాలని తెలియ జేశారు. కొత్త కేసులు గుర్తించిన వెంటనే కనీసం 20 మందికి పీఈపి మింగించాలని సూచించారు. కార్యక్రమంలో డిఎఫ్‌ఐటి పీటరు, ఎన్‌ఎల్ ఈపీ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్యాన్సర్ వైద్యాలయం నందు 27వ తేదీ గురువారం క్యాన్సర్ అవగాహన సదస్సు 'రైన్ బో స్కూల్ విద్యార్థులతో జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మి మాట్లాడుతూ.. రోజురోజుకీ క్యాన్సర్ బారిన పడి చనిపోయేవారు ఎక్కువ అవుతున్నందున ప్రజలలో అవగాహన కల్పించడం, క్యాన్సర్‌ను ఆరంభ దశలోనే కనుగొని పూర్తిగా నయం చేయడం అనునది అందరి బాధ్యత అని తెలిపారు. క్యాన్సర్‌కు దోహదపడుతున్న జంక్ ఫుడ్, ఎక్కువ మోతాదులో వాడుతున్న పెస్టిసైడ్స్ గురించి, ఎక్కువగా వాడుతున్న ప్లాస్టిక్స్ గురించి, వైరస్ వల్ల వచ్చే క్యాన్సర్లకు ఇచ్చు వ్యాక్సిన్‌ల గురించి' వ్యాయామం యొక్క ప్రాముఖ్యత, అనేక క్యాన్సర్లకు కారణమైన పొగాకు గురించి, ప్రజలలో అవగాహన కల్పించడం అవసరమని, క్యాన్సర్ బారిన పడకుండా సంవత్సరానికి ఒకసారి వివాహిత స్త్రీలు తెల్ల మైలు పరీక్ష (పాప్ టెస్ట్) రొమ్ము స్కాన్, పొట్ట స్కాన్ చేయించుకోవలసి ఉన్నది అని తెలిపారు. 40 సంవత్సరాల దాటిన స్త్రీలు రొమ్ముకు మామోగ్రామ్ ఎక్స్ రే చేయించుకోవలెను. పురుషులు 40 సంవత్సరాలు దాటినవారు పొట్ట క్యాన్, పిఎస్ఎ రక్త పరీక్ష చేయించుకోవలెను. 9 సంవత్సరాలు పైబడిన బాల బాలికలు హెచ్‌పివి వ్యాక్సిన్ (టీకా) వేయించుకోవలెను. పై జాగ్రత్తలు తీసుకోవడం వలన క్యాన్సర్ రాకుండా నివారించవచ్చును. లేదా ఆరంభ దశలో కనుగొనవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైన్ బో స్కూల్ టీచర్లు ఆర్.హర్షిత, బి.శిరీష పి.సుష్మా, 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం.నాగేశ్వర్ రావు క్యాన్సర్ గురించి మాట్లాడుతూ.. పేషెంట్లకు, అటెండర్లకు, విద్యార్థులకు క్యాన్సర్ గురించి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ వాకాటి విజయ్ కుమార్‌రెడ్డి పాల్గొనారు. ఈ కార్యక్రమంలో సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ముత్తు క్యాన్సర్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఐ.భక్తవత్సలరెడ్డి, నర్సింగ్ సూపరిండెంట్ మోహనాంబ మృదుల, పేషెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రసాద్‌ను పరామర్శించిన పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూడో డివిజన్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ల్యాండ్రి బండి బట్టలు అగ్నికి ఆహుతై ఆస్తి నష్టం సంభవించిన వైసిపి కార్యకర్త దోబి ప్రసాద్ నివాసానికి వెళ్లి ప్రసాద్‌ను గురువారం పరామర్శించి భరోసానిచ్చి ధైర్యం చెప్పారు. అగ్ని ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని చంద్రశేఖర్‌రెడ్డి స్థానిక సీఐకి ఫోన్ చేసి 3వ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్, ప్రశాంతి నగర్ ప్రాంతాలలో రాత్రి సమయాలలో తాగుబోతులు చేస్తున్న గొడవలను ఆయన దృష్టికి తెచ్చారు. ఆ ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేసి ఆకతాయిల చర్యలను కట్టడి చేయాలని కోరారు. అలాగే ల్యాండ్రి బండిని దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ రెండు అంశాలకి సంబంధించి సీఐ స్పందిస్తూ గస్తీ ముమ్మరం చేయాడంతోపాటుగా అగ్ని ప్రమాదానికి కారణమైన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని చంద్రశేఖర్‌రెడ్డికి తెలియజేశారు. కార్యకర్త ప్రసాద్‌కు జీవనాదారం అయిన ల్యాండ్రి బండిని కోల్పోయినందున కొత్త బండిని అందిస్తానని ఆ కుటుంబానికి భరోసాని ఇచ్చారు. అధైర్యపడవద్దని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కార్యకర్త ప్రసాద్‌కు తెలియజేశారు.

### సిరి గోల్డ్ ఆగ్రో ఫార్మ్స్ బాధితులను..

# ఆదుకునేందుకు లిక్విడేటర్‌ను నియమించాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అగ్రిగోల్డ్ ఆస్తులు అన్యాక్రాంతమైనట్లు సిరి గోల్డ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని నెల్లూరు సీఐడీ డీఎస్పీ కోటారెడ్డికి బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ సిరిగోల్డ్ బాధితులతో కలిపి విజ్ఞప్తి చేశారు. సిరిగోల్డ్ బాధితులు ఏజెంట్లు 15వేల మంది వరకు ఉన్నారు. సిరి గోల్డ్ ఆస్తులు విక్రయించి బాధితులకు నగదు అందించడంలో ప్రభుత్వంలో జరిగిన జాతీయం వలన 9మంది అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు. మరో ఐదు మంది అనారోగ్యంతో మానసిక వెదతో మంచం పట్టి చనిపోయారు. ఒకప్పుడు ఉన్నత స్థాయిలో జీవించిన వారు దేవాలయాల వద్ద భిక్షాటన చేసుకునే పరిస్థితి నెలకొంది. సీఐడీ ఆదినంలోని అగ్రిగోల్డ్ ఆస్తులలో ఎర్రచందనం, శ్రీగంధం, సుబాబులు, జామాయులు మొదలగు చెట్లను చట్ట వ్యతిరేకంగా నరికివేసి రాజకీయ ముసుగులో అమ్మేశారు. అగ్రిగోల్డ్ ఆస్తులలో 3500కోట్ల రూపాయలు మేరా దుర్వినియోగం జరిగింది. ఆ విధంగా సిరి గోల్డ్ ఆస్తులు 30కోట్ల రూపాయలు మేరా నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. సరిత గతిన బాధితులకు న్యాయం చేకూర్చేందుకు డిజిపి కార్యాలయంలో హెూంశాఖ లిక్విడేటర్ను నియమించాల్సి ఉంది. వెంటనే లిక్విడేటర్‌ను నియమించి చర్యలు తీసుకోవాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు నరాల సుబ్బారెడ్డి లక్ష్మణరావు కళ్ళు భాస్కర్, సిరి గోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

### అదృశమైన మహిళ..

# ఆనకట్టలో శవమై తేలింది..



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కుటుంబ కలహాల కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓ మహిళ ఉదయగిరి ఆనకట్టలో శవమై తేలిన సంఘటన గురువారం చోటుచేసు కొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. పట్టణంలోని యాదవపాళెంకు చెందిన పువ్వాడి ధనలక్ష్మి (53)కి 35 ఏళ్ల క్రితం వెంకటాద్రితో వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం కాగా వివాహాలు అయ్యాయి. కుమారుడు హరినాథ్ తల్లిదండ్రుల వద్దే ఉంటుండగా, కుమార్తె గుంటూరులో ఉంటుంది. హరినాథ్‌కు వివాహమైనప్పటి నుంచి కోడలు శిరీషతో తరచూ వివాదాలు చోటుచేసుకుంటుండేవి. ఈ నేపథ్యంలో బుధవారం సైతం వారి మధ్య వివాదం నెలకొనడంతో ధనలక్ష్మి ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుంచి గుంటూరులోని తన క మార్తె వద్దకు వెళ్లింది. కుమార్తె ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తన వద్ద ఉన్న బంగారు ఆభరణాలను కిటికీలో నుంచి వారి ఇంట్లో వేసింది. అనంతరం అక్కడ ఓ కారును అద్దెను తీసుకొని అర్ధరాత్రి సమయంలో ఉదయగిరి ఆనకట్ట వైఎస్ఆర్ సర్కిల్ వద్ద దిగి ఇంటికెళ్లకుండా సమీపంలో ఉన్న ఆనకట్ట నీటిలో దూకి ఆత్మహత్య చేసుకొంది. తెల్లవారుజామున ఆనకట్టపై వాకింగ్ చేస్తున్న స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో ఆనకట్ట వద్దకు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్థం నిమిత్తం వైద్యశాలకు తరలించి అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. తన భార్య కనిపించడంలేదని వెంకటాద్రి బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసి ఉన్నారు. కాగా మృతురాలి తండ్రి బాలయ్య తన కుమార్తె మృతిపై అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు అను మానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమ్మల కళ్యాణ వేడుక



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మేజర్ పంచాయతీలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నందు శివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కళ్యాణ మహోత్సవం వేద పండితులు శ్రీ వరాహచలం సాయి రామాచార్యులు శాస్త్రోత్తంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఉభయకర్తలుగా కుందుర్తి రాఘవేంద్రరావ్ ఇందిరమ్మలు పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. స్వామివారి గ్రామోత్సవానికి పుష్పాలంకరణ ఉభయకర్తలుగా మొగిలిగుండ్ల బాపూజీ, రమణమ్మ కుమారుడు కుందుర్తి సుమంత్, దుర్గ దంపతులు ఉభయకర్తలుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనీ స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# నేడు వేలంపాటలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం శిథిలమైన రిక్షాలు, ఆటోలకు ఆత్మకూరు డివిజనల్ పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ షేక్ కరీముల్లా గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

## 4 నుంచి విజ్ఞాన ప్రదర్శనలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వచ్చేనెల 4వ తేదీ నుంచి మండలంలోని 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు స్థానిక సికిందర్ పిక్చర్ ప్యాలెస్‌లో చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్లో భాగంగా విజ్ఞాన ప్రదర్శనలు జరగనున్నట్లు ఎంఈవో-2 శ్రీనివాసులు గురువారం తెలిపారు. అందులో భాగంగా సీఆర్‌ఎంటీలతో సమీక్షా సమావేశం నిర్వహించి విధివిధానాలు వివరించారు. ప్రతి విద్యార్థి రూ.30 చెల్లించి టిక్కెట్ తీసుకోవాల్సి ఉందన్నారు.

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

▶ శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ▶ విశేషంగా తరలివచ్చిన భక్తులు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం వెంకటేశ్వరపురం, జనార్దన్ రెడ్డి కాలనీ నందు వెలసియున్న శ్రీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్వామి అమ్మవార్లకు విశేష పూజల అనంతరం కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకుని అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి విచ్చేసి శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వనాధుని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు తాళ్లపాలెం మాల్యాద్రి, అనసూయమ్మ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు వేమిరెడ్డికి ఘన స్వాగతం పలికి స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అర్చక స్వాములు తీర్థ ప్రసాద వినియోగాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మహాశివరాత్రి పర్వదినాన్ని స్థానికులు వైభవంగా నిర్వహించడమే కాకుండా పేదల కు అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టడం గొప్పవిషయం అన్నారు. ప్రజలందరిపై ఆ మహా శివుని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ వ్యవస్థాపకులు, కమిటీ సభ్యులు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం, ఈ కార్యక్రమాల్లో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని వారికి ధన్యవాదాలు తెలిపారు.

# వీఎస్‌యూలో నేషనల్ యూత్ ఫెస్టివల్ గోడ ప్రతుల ఆవిష్కరణ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025 గోడ ప్రతులను వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ నేషనల్ యూత్ పార్లమెంట్ 2025ను జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువ కేంద్రం, నెల్లూరుకు బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. తనేషనల్ యూత్ పార్లమెంట్ 2025 యువతకు ఆలోచనల పంచుకోలకు, దేశాభివృద్ధిపై తమ ప్రణాళికలను తెలియజేయడానికి మంచి వేదికగా మారుతుందని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు 'మై భారత' పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని, 'వికసిత్ భారత్' పై ఒక నిమిషం నిడివి గల వీడియోను చిత్రీకరించి అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ పోటీ ద్వారా ఎంపికైన 150 మందికి 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' అనే అంశంపై మూడు లేదా నాలుగు నిమిషాలపాటు ప్రసంగించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. అనంతరం, ఐదుగురు నిపుణుల జ్యూరీ ప్యానెల్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మందిని రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్‌కు ఎంపిక చేస్తుందని వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురికి జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో తమ ఆలోచనలు వెల్లడించే అవకాశం లభిస్తుందని వైస్ ఛాన్సలర్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే. సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్ విజయ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్‌బి సాయినాథ్, డాక్టర్ పీవీ సుబ్బారెడ్డి, పిఆర్ఓ డాక్టర్ నీల మణికంఠ పాల్గొన్నారు.

# పైనంపురం గ్రామంలో.. రీసర్వే పరిశీలన

## సూచనలు సలహాలు ఇచ్చిన జాయింట్ కలెక్టర్ కార్తీక్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పైనంపురంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ కార్తీక్ గురువారం పరిశీలించారు. మధ్యాహ్నం నాలుగు గంటలకు ఆయన ఈ గ్రామానికి వచ్చారు. జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడంతో అధికారులు తగిన వివరాలను ఆయనకు వివరించారు. రైతులు యొక్క పట్టా భూములకు సంబంధించి అధికారులు జారీచేసిన జిటి నోటీసులు గురించి సమగ్రంగా అడిగారు. రైతులు హాజరైన విషయంతోపాటు సర్వే పనులు పరిశీలించి సముద్రం కోతకు గురైన పట్టా భూములు కూడా ఆయన చూశారు. సర్వే అంశానికి సంబంధించి అధికారుల బృందానికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు డిఎస్ఎల్ఓ నాగశేఖర, ఐఓఎస్ రఘురామరాజు, డిఐఓఎస్ రాము, మండల సర్వేయర్ అను రూప్, సర్వే డిప్యూటీ తహసిల్దారు శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి మహోత్సవంలో కృష్ణపట్నం గ్రామంలోని మనుము సిద్దేశ్వర స్వామికి లింగోద్భవ మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఘనంగా చేశారు. భక్తులు రుద్రాభిషేకం చూసి భక్తి శ్రద్ధలు ఆచరిస్తూ హర హర మహాదేవ శంభో శంకర హర హర మహాదేవ శంభోశంకర అంటూ పరవశించిపోయారు. విశేష పుష్ప అలంకరణతో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయ కర్తలగా సీపారెడ్డి రామ్మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసినట్లు ఆలయ అధికారులు గురువారం తెలిపారు.

## ఆదిదంపతులు కళ్యాణోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామి అమ్మ వార్ల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకను చూడడానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. స్వామి అమ్మవార్లను చూడడానికి రెండు కళ్ళు సరిపోవు అన్నట్లు అయిపోయింది. అనంతరం వెండి గజ వాహనం పై స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చారు. ఈ వేడుకలు చూడడానికి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. భక్తులకు దేవస్థానం వారు తీర్థ ప్రసాదాలు అందించారు. మహిళలు కోలాట నృత్యాలతో అలరించారు. ఈ వేడుకలు దేవస్థాన కార్య నిర్వహణాధికారి, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రణాళిక బద్ధంగా ఉండాలి : జడ్పీ సీఈఓ విద్యారమ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధి విషయంలో అధికారులు ప్రణాళిక బద్ధంగా ఉండాలని జడ్పీ సీఈఓ విద్యారమ అన్నారు. గురువారం ఆమె ఎంపీడీవో కార్యాలయానికి విచ్చేశారు. సాధారణ తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. కొన్ని అంశాల పైన ఎంపీడీవో నాగమణి తో చర్చించారు. అనంతరం సీఈఓ మాట్లాడారు. ప్రజల పట్ల జవాబు దారితనంగా పనిచేస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం వైభోగం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు, దర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలోని శ్రీ సుందరేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రాహోమం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేదపారాయనం, నాదస్వర కచ్చేరి,శ్రీ మీనాక్షీ సమేత శ్రీ సుందరేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. రాత్రి శ్రీ సుందరేశ్వర స్వామి వారికి గజ వాహన సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది.

# శ్రీ కాశీ విశ్వనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వెంకటేశ్వర పురం శివాలయం శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి. ఈ కార్యక్రమానికి విశేషంగా భక్తులు తరలివచ్చారు. వెంకటేశ్వరపురం, జనార్దన్ రెడ్డి కాలనీ నందు వెలసియున్న శ్రీ అన్నపూర్ణ దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురు వారం స్వామి అమ్మవార్లకు విశేష పూజల అనంతరం కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకుని, అన్నసంత ర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి విచ్చేసి శ్రీ అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వనాధుని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్తలు తాళ్లపాలెం మాల్యాద్రి, అనసూయమ్మ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక



తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు వేమిరెడ్డికి ఘన స్వాగతం పలికి స్వామి వారి దర్శన ఏర్పా ట్లు చేశారు. అనంతరం అర్చక స్వాములు తీర్థ ప్రసాద వినియోగాలు అందజేసి వేద ఆశీర్వ చనం చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మహాశివరాత్రి పర్వదినాన్ని స్థానికులు వైభవంగా నిర్వహించడమే కాకుండా పేదలకు అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టడం గొప్పవిషయం అన్నారు. ప్రజలందరిపై ఆ మహా శివుని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు. ఆలయ వ్యవస్థాపకులు, కమిటీ సభ్యులు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం, ఈ కార్యక్రమాల్లో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని వారికి ధన్యవాదాలు తెలిపారు.

# రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల గ్రామము నందు సాగు చేస్తున్న ఐఎన్‌డిఐజి ఏపీ పొలంబడి పొలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అధికారి ఆర్.వెంకట సునీల్ కుమార్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ పద్ధతులలో సాగు చేస్తున్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ ఉత్పత్తులకు మార్కెట్ ధర కన్నా అధిక ధర లభిస్తుందని తెలియజేసినారు. రైతులు సేంద్రియ సాగులో అధిక శాతం పంటలు సాగు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం వైపు రైతులు మొగ్గు చూపాలని తెలియజేశారు. తదుపరి సహాయ వ్యవసాయ సంచాలకులు నెల్లూరు వారి కార్యాలయంలో వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శ్రీనివాసులు వ్యవసాయ అధికారులు డి.నీరజ, బీ.లీనా వ్యవసాయ విస్తరణ అధికారులు శివప్రసాద్, ధర్మతేజ, సాయికుమార్ సింగ్ అభ్యుదయ రైతులు బాబురావు, సర్వేశ్వరరావు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేలైన వ్యవసాయ పద్ధతులపై పొలంబడి

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలంలోని జగదేవి పేట గ్రామంలో మేలైన వ్యవసాయ పద్ధతులుపై పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఏ.రాజ్ కుమార్ మాట్లాడుతూ.. మండలంలో 5 ఇండి గ్యాప్ పొలం బడులకు 5మంది రైతులను ఎంపిక చేయటం జరిగిందన్నారు. వీరికి మేలైన వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు. మేలైన వ్యవసాయ పద్ధతులు అనగా, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు సూచించినటువంటి ఎరువులు, పురుగులు మందులు వాడి, పురుగుమందుల అవశేషాలు లేని పంట దిగుబడులు సాధించడమేనతని అన్నారు. దీనిలో భాగంగా మైపాడు గ్రామం నుంచి ఇద్దరు రైతులు, నరసాపురం గ్రామం నుంచి ఒక రైతు, ఇందుకూరుపేట నుంచి ఒక రైతు, కొత్తూరు నుంచి ఒక రైతును ఎంపీక చేయడం జరిగిందన్నారు. ఈ 5మంది రైతులు ఎరువులు, పురుగుమందులు తక్కువ మోతాదులో వినియోగించి, నాణ్యమైన దిగుబడులు సాధించే విధంగా, వారికి పొలంబడుల్లో శిక్షణ ఇవ్వడం




జరుగుతుందని పేర్కొన్నారు. వీరికి ప్రభుత్వం తరపున సర్టిఫికెట్ కూడా ఇవ్వటం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా గురువారం ఎక్స్టర్నల్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా ప్రభుత్వం తరపున పి.సునీల్ రెడ్డి విత్తన ధ్రువీకరణ విభాగం నుంచి మండలంలో పర్యటించడం జరిగిందని తెలియజేశారు. రైతులు వాడిన ఎరువులు, పురుగు మందులకు సంబంధించిన రికార్డులను, రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.రాజకుమార్, మండల వ్యవసాయ అధికారి డి.రఘునాథరెడ్డి, వీఏఏలు నరహరి, పెంచలయ్య, నరేష్, మాదయ్య, ఝాన్సీ, దీక్షిత పాల్గొన్నారు.

## శ్రీధర్ రెడ్డిని జైలుకు వెళ్లి పరామర్శించిన పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజార్‌న్యూస్ :** నెల్లూరు సెంట్రల్ జైల్లో గుంటూరు జిల్లాకు చెందిన వైఎస్‌ఆర్సిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ వైసీపీ నాయకులు అవుతు శ్రీధర్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డితో మాట్లాడి ఆరోగ్య విష యాలు జైలులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని సూచించారు. జైలులో ఉన్న పరిస్థితులు తెలుసుకొని అక్కడ జైలు సూపరెండెంట్‌తో మాట్లాడారు. వయసు రీత్యా, ఆరోగ్య రీత్యా శ్రీధర్‌రెడ్డికి కొన్ని ఇబ్బందులు ఉన్నందున ఆయనకు ఏ ఇబ్బంది రాకుండా చూడాలని సూపరెండెంట్‌కి తెలియజేశారు.

## భక్తుల మన్ననలు పొందిన చక్రికాశ్రీ చౌదరి

**కావలి, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు ఏర్పాటుచేసిన భరతనాట్యం తనకున్న ప్రావీణ్య తను ప్రదర్శించి భక్తుల మన్ననలను పొందిన చక్రికా శ్రీ చౌదరిని ఎంత గానో అభినందించారు. భరతనాట్యం ఐదు సంవత్సరాల నుండి తన నైపుణ్యతతో ఎంతోమందిని



ఆకట్టుకుని ఎన్నో ప్రశంస పత్రాలను, మెమొంటోలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యుల చేత అందుకోవడం జరిగింది. తను చదువుతున్న పాఠశాలకు కీర్తి ప్రతి ష్టలు తీసుక వచ్చిన చిన్నారిని పలువురు అభినందించారు. రాబోవు రోజు లలో ఈ చిన్నారి ఇంకా ఎంతో ఉన్నత స్థితిలో ఉండాలని కోరారు.

## జాప్ నూతన రాష్ట్ర కమిటీ 2025-26 ఎన్నిక

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) 2025-26 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. ప్రెసిడెంట్‌గా ఎ.రవీంద్రబాబు (రవితేజ) (ఎడిటర్, రవి కిరణాలు), జనరల్ సెక్రటరీగా ఆర్.వి. సూర్యనారా యణరెడ్డి (కడప), ట్రెజరర్‌గా ఎస్.భానుప్రసాద్, (సీనియర్ రిపోర్టర్, తిరుపతి), వైస్ ప్రెసిడెంట్‌గా వి.సత్యనారాయణ (సీనియర్ రిపోర్టర్, విజయవాడ), వైస్ ప్రెసిడెంట్‌గా కె.రామచంద్రరెడ్డి (సీనియర్ రిపోర్టర్, అనంతపురం), వైస్ ప్రెసిడెంట్‌గా ఎ.సత్యనారాయణ (సీనియర్ రిపోర్టర్, విజయనగరం), సెక్రటరీలుగా ఎన్. లక్ష్మీపతి (సీనియర్ రిపోర్టర్, చిత్తూరు), వి.కృష్ణ (సీనియర్ రిపోర్టర్, విశాఖపట్నం), ఇసి మెంబర్‌గా ఎం. సునీల్ కుమార్ (ఎడిటర్, సూర్య, ఆదోని, కర్నూలు జిల్లా), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బూస నాగేశ్వరరావు (సీనియర్ రిపోర్టర్, నర్సారావుపేట, జి.శివకుమార్ (సీనియర్ రిపోర్టర్, విజయవాడ), టి.రామాంజనేయులు (సీనియర్ రిపోర్టర్, మంగళగిరి, గుంటూరు జిల్లా), ఎం. యల్లారెడ్డి (సీనియర్ రిపోర్టర్, అన్నమయ్య జిల్లా), శ్రీమతి కె.లలితకుమారి (సీనియర్ రిపోర్టర్, పల్నాడు), ఇ.కందస్వామి (సీనియర్ రిపోర్టర్, చిత్తూరు), జె.వి.ఆర్. వర్మ (సీనియర్ రిపోర్టర్, విజయ నగరం), కె.మురళి కృష్ణ (సీనియర్ రిపోర్టర్, నెల్లూరు) ఎస్. లక్ష్మణరావు (సీనియర్ రిపోర్టర్, జి.కె.వీధి మండలం, అనకాపల్లి జిల్లా), ఎ.శ్రీనివాసులు (సీనియర్ రిపోర్టర్, గుంటూరు), ఇ.బాలచంద్ర (సీనియర్ రిపోర్టర్, తిరుపతి), బొమ్మిశెట్టి మోహన్ (సీనియర్ రిపోర్టర్, మైదుకూరు, కడప జిల్లా), బి.సుధాకర్ (సీనియర్ రిపోర్టర్, ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా).

**జాప్ అడ్వైజరీ కమిటీ :** ఉప్పల లక్ష్మణ్, చైర్మన్ కడప, బిఎస్ఎస్ శశి, వైస్ చైర్మన్ విశాఖపట్నం, జి.ఎస్.రాజు, వైస్ చైర్మన్ గుంటూరు, కేశవ రమేష్, మెంబర్ నర్సారావుపేట, పల్నాడు, పెట్లూరి వెంకటేశ్వరరావు, ఒంగోలు.

# దళితులపై దౌర్జన్యం అన్యాయం : సీపీఎం నేతలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మురుగుళ్ళలో దళితులపట్ల అగ్రామ అధికార పార్టీ అగ్రవర్ణాలవారు దౌర్జన్యంగా వ్యవహరించడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరులోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మురుగుళ్ళలో ఎస్‌సి మాదిగ సామాజిక వర్గానికి చెందిన 70కుటుంబాలవారున్నారని, పంచాయతీ అనుమతితో 2021లో వారు మత్స్య సహకారసంఘాన్ని ఏర్పాటు చేసుకున్నార్నన్నారు. అప్పటినుండి వారు చెరువులో చేపలువట్టుకొని పంచాయతీకి లీజు చెల్లిస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. సొసైటి నిబంధనలకనుగుణంగా కొనసాగుతున్నారని, ఈదపా చెరువులో దాదాపు 8లక్షల రూపాయలవిలువగల చేపపిల్లలను వదులుకోగా జీర్ణించుకోలేని గ్రామంలోని అధికారపార్టీకి చెందిన అగ్రవర్ణాలవారు సొసైటి రద్దుకు మంత్రి ద్వారా యత్నించగా ఆయన వీలుకాదనడంతో ఆయనచేత అధికారులమీద వత్తిడి తెచ్చి చేపల రక్షణకు ఏర్పాటుచేసిన వలలను తీసేయాలంటూ మత్స్యశాఖ జెడి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఎలాంటి సమాచారంలేకుండా వలలను తొలగించారని, ఇది దుర్మార్గమని ఆయన విమర్శించారు. జిల్లా కార్యదర్శి ఎం. పుల్లయ్య మాట్లాడుతూ.. గతంలో గ్రామంలో ఎస్సీలను చెప్పులతో కొట్టిన విషయమై ఎస్ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టి ఉన్నారని, ఆ కేసును ఉపసంహరించుకోవాలని లేదంటే వలలు తీసేయాలంటూ బెదిరించారన్నారు. వలలను తొలగించి దళితులకు అన్యాయం చేస్తున్న వారిపై ఎస్‌సిఎస్టీ అట్రాసిటికేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నెల్లూరు నగర మాజీ డిప్యుటీమేయర్ మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజికవివక్షకే కాకుండా వారి కడుపుకొట్టేందుకు యత్నిస్తున్నవారిపై సుమోటోగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, దళితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# ఏపీకాట్వా క్యాలెండర్లు ఆవిష్కరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాపుటీచర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపికాట్వా) నూతన సంవత్సర రాష్ట్రస్థాయి పాకెట్ క్యాలెండర్లను ఆవిష్కరించి అందరికీ పంపిణీ చేశామని కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పేర్కొన్నారు. సర్వేల్లి నియోజకవర్గ కాట్వా అధ్యక్షుడు మొరిమిశెట్టి శివశంకర్ అధ్యక్షతన జరిగిన సర్వేపల్లి నియోజకవర్గ పాకెట్‌క్యాలెండర్ల సమావేశంలో ఈ డైరీలను ఆవిష్కరించి అందరికీ పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో విద్యుత్‌శాఖ డీఈఈ (విజిలెన్స్) పి.సుధాకర్ పాల్గొన్నారన్నారు. ఈసందర్భంగా కమతం సుబ్బారావు మాట్లాడుతూ.. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఏపికాట్వాను బలోపేతం చేసేందుకు సభ్యులు, కార్యవర్గ ప్రతినిధులు ప్రత్యేకశ్రద్ధతో కృషిచేయాలని పిలుపునిచ్చారు. బలిజుద్యోగులసంఘం, బలిజ ఉపాధ్యాయులసంఘంల సమన్వయంతో కాపు సామాజికవర్గీయుల సంక్షేమం, అభివృద్ధి, సమస్యలపరిష్కారం, హక్కులపరిరక్షణ, కోర్కెల సాధనకు తమవంతుగా కృషిచేయాలని, సంఘాన్ని పటిష్టం చేయాలని ఆయన కోరారు. కాపు విద్యార్థులకు అవసరమైన ఆర్థికచేయూతనివ్వాలని, ప్రోత్సహించాలని కూడా సుబ్బారావు సూచించారు. జిల్లా కాట్వా అధ్యక్షుడు డి.వి.రామ్మోహన్ మాట్లాడుతూ సంఘ సభ్యత్వనమోదును వేగవంతంగా చేయాలని, అధికంగా చేయాలని కోరారు. ఈ సందర్భంగా మొరిమిశెట్టి శివశంకర్ మాట్లాడుతూ.. తామంతా ఐక్యంగా సమిష్టికృషితో సభ్యత్వనమోదును త్వరితగతిన పూర్తిచేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాట్వా గౌరవాధ్యక్షుడు విష్ణుమోహన్, ప్రధానకార్యదర్శి ఏ.హజరత్తయ్య, సంఘ ప్రతినిధులు గునుకుల శివయ్య, నలగండ్ల మురళీకృష్ణ, తంబా అంకయ్య, దర్శి వెంకటేశ్వరరావు, పసుపులేటి పూర్ణచంద్రరావు, ఎస్.వి.రవీంద్ర, పరుచూరు అమరేంద్ర, నీలిశెట్టి హరికృష్ణ, తోట మహంత్, శీలం రమేష్, చెరుకూరు పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎదురుకోలు ఉత్సవం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం మహాశివరాత్రి మహోత్సవంలో రెండో రోజు గురువారం రాత్రి అనేక కార్యక్రమాలు జరిగినాయి. బస్టాండ్ సెంటర్ పోలేరమ్మ రాయి వద్ద జరుగుతున్న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ రాయబారం ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు గూడలి వెంకట నగేష్ బాబు శర్మ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేదమంత్రాలు శివనామ స్మరణతో ఈ కార్యక్రమం జరిగింది. తదుపరి సిద్దేశ్వర స్వామి ఆలయం నందు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, బాణాసంచా పేలుళ్లతో కళ్యాణం జరిగింది. విశేష పుష్పాలంకరణతో స్వామి కళ్యాణ మందిరం కళకళలాడింది. ఉభయకర్తలుగా తెలుగు బేరి వైశ్య భక్త బృందం వ్యవహరించింది. తీర్థ ప్రసాదాలు పంపిణీ, అన్న ప్రసాద వినియోగ కార్యక్రమం కూడా జరిగింది. నిత్యార్చన, అభిషేకము, స్వామివారికి గ్రామోత్సవాన్ని ఘనంగా చేశారు. ఈ కార్యక్రమాలకు దేవస్థానం ఉభయ కర్తలగా వ్యవహరించింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా సాగిన ఆదిభిక్షువు గిన్నె బిక్ష



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా పొదలకూరు పురాతన శివాలయంలో కొలువైన శ్రీ కామాక్షితాయి రామలింగేశ్వర స్వామి వారు గురువారం సాయంత్రం పట్టణ పురవీధుల్లో చేపట్టిన గిన్నె భిక్ష నేత్రపర్వంగా సాగింది. తమ ఇళ్ళ వద్దకు వచ్చిన ఆదిభిక్షువైన స్వామివారికి భక్తులు కాయ, కర్పూరం సమర్పించి గిన్నెలో భిక్ష వేశారు. స్వామి వారి రాకతో పురవీధులన్నీ హరహర మహాదేవ శంభో శంకరా అంటూ శివనామస్మరణతో మారు మోగాయి. పొదలకూరు మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పరమేశ్వరుడు, పార్వతీ దేవిని వివాహం చేసుకునే సమయంలో సప్త ఋషులు స్వామివారికి సహాయ సహకారాలు అందించారు. తన కళ్యాణంలో భక్తులందరినీ భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో శివుడు గిన్నె భిక్ష కార్యక్రమాన్ని చేపట్టారని శివాలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి తెలిపారు. అలాగే తమ భక్తులు తెలుసో, తెలియకో చేసిన పాపాలను స్వామి వారు భిక్ష రూపంలో స్వీకరించి ఈ గిన్నె భిక్ష ద్వారా వారి పాపాలను తొలగిస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కళ్యాణానికి ముందు రోజున స్వామివారు గిన్నె భిక్ష కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో ఉభయకర్తలుగా పొదలకూరు మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శివ కుమార్ శర్మ, స్వామి, సీసీఆర్ ప్రసాద్, ఎ.క్రిష్ణమూర్తి, యమ్.రాజశేఖర్, పీబీఎస్‌వి ప్రసాదరావు, బి.గోపాలకృష్ణమాచార్యులు వ్యవహరించారు.

# రేషన్‌కార్డులు, పెన్షన్లకోసం ఎదురుచూపులు

**- ప్రభుత్వం నుండి విడుదల కాని ఉత్తర్వులు - నిబంధనలు సడలించిఅర్హులందరికీ న్యాయం కోరుతున్న జనాలు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నూతనంగా రేషన్‌కార్డులు, వివిధ రకాల పెన్షన్లకు అర్హులైన వారు ప్రభుత్వ ఆదేశాలు, ఉత్తర్వులకోసం ఎదురు చూస్తున్నారు. దరఖాస్తులు చేసుకోవాలంటూ సోషల్‌మీడియాలో అప్పుడప్పుడూ కన్పిస్తుందేకానీ ఇంకా ప్రభుత్వం తగిన ఉత్తర్వులివ్వలేదు. అర్హతల నియమావళిని కూడా విడుదల చేయలేదు. అయితే వివిధ పెన్షన్లు, రేషన్‌కార్డులు, సంక్షేమకార్యక్రమాల మంజూరులో అర్హులందరికీ న్యాయం చేయాలని, గతప్రభుత్వంలోఉన్న నిబంధనలను సడలించాలని వివిధ వర్గాల ప్రజలు కోరుతున్నారు.గత ప్రభుత్వ నిర్ణయాలు అమలు చేస్తే ఇబ్బందికరమని కొందరు, కొన్ని నిర్ణయాలు అమలుచేయకుంటే ఇబ్బందికరమని మరికొందరు అభిప్రాయపడ్డారు. 20సంవత్సరాలకు క్రితం ప్రభుత్వం డిఫారం పట్టాగా రైతులకు ఇచ్చిఉంటే అలాంటివారికి ఫ్రీహోల్డ్ అంటూ వైసిపి ప్రభుత్వం పలువురు రైతులకు ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆ భూములను విక్రయించుకోవచ్చని, రిజిస్టర్ చేసుకోవచ్చని నిర్ణయించారు. దాదాపు ఏడాదిక్రితం ఈ పర్టిఫికేట్లు ఇవ్వడంతోపాటు ఆన్‌లైన్‌లో ఆయా పొలాలకు సంబంధించి గత ఏడాది ఫ్రీహోల్డ్ చేయబడిందని నమోదు చేశారు. కానీ తీరా చూస్తే ఈ నూతన ప్రభుత్వం ఫ్రోహెల్డ్ అంశాన్ని పెండింగ్‌లో ఉంచింది. దాంతో ఆ సర్టిఫికేట్లు పొందిన రైతులు తీవ్ర నిరాశకుగురై ఆవేదన చెందుతున్నారు. తమకు 20సంవత్సరాలకు ముందు ఇచ్చిన డిఫారం పట్టాలు శాశ్వతపట్టాలుగా మారనున్నాయని సంబరపడ్డ రైతులు దిగాలు చెందిన ఉన్నారు. ప్రభుత్వం ఈవిషయమై పరిశీలించిన కొత్తగా ఇవ్వకున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు ఇచ్చివారికి చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## పెన్షన్లకు గత ప్రభుత్వ నియమాలు పాటించవద్దు

వివిధ రకాల పెన్షన్ల కొనసాగింపు, మంజూరుకు గత వైసిపి ప్రభుత్వ నియమాలు అమలుచేయవద్దని, చాలామంది తీవ్రంగా నష్టపోతారని అనేకమంది పెన్షనర్లు, పెన్షన్‌కు అర్హులైనవారు కోరుతున్నారు. గత ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న రైస్‌కార్డుదారులందరూ అర్హులు కాగా విద్యుత్ వినియోగం నెలకు 300యూనిట్లుకన్నా అధికంగా ఉందని, ఇంటికొలతలు అధికంగా ఉన్నాయని, నాలుగుచక్రాల వాహనాలున్నాయని, కుటుంబసభ్యులు ఆదాయపన్నులు చెల్లిస్తున్నారంటూ అనేకమందిని అనర్హులుగా చేసి పెన్షన్లు రద్దుచేశారు. అర్హులు నూతనంగా దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా చేశారు. దాంతో అందరూ లబోదిబో అంటూ తీవ్ర ఆవేదనకు గురికాగా పెన్షన్లను రద్దుచేసి పలువురికి వైసిపి ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ తెలుగుదేశం నాయకులు గగ్గోలు పెట్టారు. కాగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం అదే నియమాలను అమలుచేయనుందని, అనర్హులంటూ పలువురి పెన్షన్లకు ముప్పురానుందని, కొత్తగా పెన్షన్ల మంజూరుకు గత నిర్ణయాలు, నియమాలు పాటించనున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గత నిర్ణయాలు అమలు ఉంటుందా లేదా, తాజా నిర్ణయాలా అనేది ప్రభుత్వం నుండి సచివాలయాకు ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదంటున్నారు. ఏదేమైనా అర్హులకు నియమావళి అంటూ రైస్‌కార్డుదారులకు నూతన పెన్షన్లు మంజూరుకాకున్నా, ప్రస్తుతం ఉన్న పెన్షన్లు రద్దయినా అనేకమంది నష్టపోయేపరిస్థితి, ఆందోళనకుగురయ్యే పరిస్థితి, అలజడి చెలరేగే పరిస్థితి ఉంటుందని, ప్రభుత్వం పునరాలోచించి గతంలో తెలుగుదేశం అమలుచేసిన నియమావళినే ప్రాతిపదికన తీసుకోవాలని, వైసిపి నియమాలు అమలుచేయరాదని, సాధారణ,మధ్య తరగతి కుటుంబాలవారు కూడా విద్యుత్ 300యూనిట్లకన్నా అధికారంగా వినియోగించుకునే పరిస్థితి ఉంటుందని, బిడ్డలు చదువుకుంటూ కనీస అవసరాలను వాడుకుంటుంటారని, అలాంటివారిని గమనించాలని, ఆంక్షలపేరుతో పెన్షన్లు రద్దుచేయరాదని అనేకమంది కోరుతున్నారు.

# చెరువులో వృక్షసంపదను నిర్లక్ష్యం చేయడం తగునా..



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు చెరువులో అటవీశాఖ ఆధ్వర్యంలో పెంచిన నల్లతుమ్మ వృక్షసంపదను సంబంధిత అధికారులు అత్యంత నిర్లక్ష్యం వహించారని, రాబడిని వృధా చేశారని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ విమర్శించారు. ఆయన జిల్లా కౌలురైతుసంఘ నాయకుడు గంటా లక్ష్మీపతి, మండల రైతుసంఘ అధ్యక్షుడు కృష్ణప్రసాద్‌లతో కలిసి ఆత్మకూరు చెరువును పరిశీలించారు. గతంలో అటవీశాఖ వారు చెరువులోతట్టు తుమ్మల మొక్కలు వేయడం, అవిపెరిగి పెద్దయినా వాటిని గురించి పట్టించుకోనందున ఎండిపోవడంతోపాటు మట్టిగా మారుతున్న పరిస్థితిని వారు పరిశీలించారు. గతంలో చెరువుల్లో సామాజికఅటవీశాఖ ఆధ్వర్యంలో తుమ్మమొక్కలు నాటితే అవి పెరిగిపెద్దవయ్యాక వేలంద్వారా విక్రయించి తద్వారా వచ్చే రాబడిని అటవీశాఖకు, సాగునీటి సంఘానికి, పంచాయతీకి వాటాగా చెల్లించేవారు. కానీ ఆత్మకూరు చెరువులో దాదాపు 4దశాబ్దాల క్రితం వేసిన తుమ్మ మొక్కలు పెరిగినా వాటిని పట్టించుకోనందున అన్యాక్రాంతం కావడం, ఎండిపోవడం, మట్టిగా మారుతుండడం జరుగుతోంది, ప్రాచీన చరిత్రకలిగి 1098ఎకరాల ఆయకట్టు కలిగిన, ఆరు తూములు కలిగిన, క్రమీణా 5600ఎకరాల ఆయకట్టుగా మారిన ఆత్మకూరు చెరువులోతట్టు వందలాది ఎకరాల్లో తుమ్మ మొక్కలు నాటిని అధికారులు వాటిని గాలికొదిలేశారని లక్కు ప్రసాద్ పేర్కొన్నారు. సకాలంలో వాటని వేలం వేసి ఉంటే అధికమొత్తంలో రాబడి వచ్చి ఉండేదన్నారు. నువ్వురుపాడు వద్ద ఒక తూము ఉండగా సక్రమంగా సాగునీరందడం లేదన్నారు. కాగా చెరువులో తుమ్మచెట్లను వేలం వేసి ఉంటే వివిద పనిముట్లు, పరికరాలు,ఫర్నిచర్‌కు జనాలు అధికంగా పాటలో పాల్గొని కొనుగోలు చేసేవారని, అధికమొత్తంలో ఆదాయం వచ్చి ఉండేదని ప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటికైనా వంటచెరుకుగానైనా వేలం వేస్తే కొంతమేరకైనా రాబడి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు ఆత్మకూరు అటవీశాఖాధికారికి వారు ఒక వినతపత్రం అందజేసి వివరాలు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు కూడా ఈ చెట్ల విషయం గురించి పట్టించుకోనకపోవడం విచారకరమన్నారు. ప్రజల ఆస్తి మట్టిపాలవుతుంటే అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడం అత్యంత శోచనీయమన్నారు. ఇప్పటికైనా స్పందించాలని లక్కు ప్రసాద్ తదితరులు డిమాండ్ చేశారు.

# ఆత్మకూరును తాకని నామినేటెడ్ పదవులు

● ఆతృతగా ఆశావహులు ● 3వ విడతకోసం ఎదురుచూపులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం త్వరలో నామినేటెడ్ పోస్టులకు ఆపార్టీకోసం శ్రమించిన వారిని నియమిస్తారని చెబుతుండడంతో ఆత్మకూరు నియోజకవర్గంలో ఆశావహులు అధికంగానే కన్పిస్తుండేవారు కాగా ఇప్పటికి రెండువిడతలుగా ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు భర్తీచేసినా ఇప్పటివరకు ఆత్మకూరు నియోజకవర్గంలో ఒక్కరికికూడా పదవీప్రాప్తం కలుగలేదు. గతంలో నామినేటెడ్‌పోస్టులు భర్తీఅవుతాయని అందరూ భావిస్తుండేవారు. విజయవాడలో వరదలు రావడంతో వాయిదాపడ్డాయని చెబుతుండేవారు. ఎప్పుడెప్పుడు విజయవాడలో సాధారణపరిస్థితి ఏర్పడుతుందా, నామినేటెడ్ పోస్టులు దక్కుతాయా అని నాయకులు ఆతృతగా ఎదురుచూస్తుండేవారు. ఇటీవల కొన్ని నామినేటెడ్ పదవులు భర్తీకాగా ఆత్మకూరు ప్రాంతానికి ఏమీ రాలేదు. కాగా ఇటీవల ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం సభ్యత్వకార్యక్రమ సమీక్ష సందర్భంగా త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీకానున్నాయని పేర్కొన్నారు. దాంతో ఆశావహుల్లో మరింతగా ఆతృత మొదలైంది. కాగా రెండవవిడత నామినేటెడ్‌పోస్టుల జాబితా విడుదలైనా ఆత్మకూరు నియోజకవర్గంలో ఎవరికీ పదవి దక్కలేదు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి వివిద నామినేటెడ్ పోస్టులను కూటమిలోని తెలుగుదేశంకు 60శాతం, జనసేనకు 30శాతం, బిజెపికి10శాతం ఇచ్చేలా ఇప్పటికే నిర్ణయించిన విషయం తెల్సిందే. ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి విజయానికి కృషిచేశారు. ఆయన ఎమ్మెల్సీ పదవిపై



ఆశలుపెట్టుకున్నారని తెలుస్తోంది. మరో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యనాయుడు మేనల్లుడు, నెల్లూరు కిమ్స్‌హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్ళూరు గిరినాయుడు అన్నివిధాల ఆనం విజయం కోసం అహర్నిశలు తీవ్రంగా శ్రమించారు. ఆయనకు రాష్ట్రస్థాయి చైర్మెన్ పదవి లభించగలదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇక జిల్లాకేంద్రసహకారబ్యాంకు మాజీ చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేయాలని భావించి వీలుకానందున విరమించుకొని ఆయనకు అభిమాననేత ఆనం విజయం కోసం తీవ్రంగా కృషిచేశారు. ఆయనకు కూడా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవి దక్కగలదని భావిస్తున్నారు. నియోజకవర్గస్థాయిలో తెలుగుదేశంనేతగా ఉన్న మాజీ మండలాధ్యక్షుడు పుట్టం బ్రహ్మానందరెడ్డి కూడా నామినేటెడ్ పదవి ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. అనాదిగా పార్టీలో ఉంటూ వివిద నియోజకవర్గాలకు పరిశీలకులుగా వ్యవహరించిన రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, అనాదిగా పార్టీకోసం తీవ్రంగా శ్రమిస్తున్న రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇక మండలాల స్థాయిలో పార్టీలో వివిద స్థాయిల్లో ఉన్న నేతలు కూడా అత్యధికంగానే నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్నారని తెలుస్తోంది. దీర్ఘకాలిక ప్రధాన ప్రజాసమస్యలపై పోరాటాలు సాగిస్తూ నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన నలిశెట్టి శ్రీధర్ కూడా ఓమోస్తర్ నామినేటెడ్ పోస్టు పొందగలరని భావిస్తున్నారు. బిజెపిలో సీనియర్లు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్‌లు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ అధిష్ఠానం పార్టీకోసం కృషిచేసిన సీనియర్ల జాబితాలు సేకరించిందని, పోస్టులకు ఎంపికలో ప్రాధాన్యతాక్రమం ఉంటుందని భావిస్తున్నారు. కొందరు నేతలు తమ బయోడేటాలను అధిష్ఠానానికి అందించారని కూడా తెలుస్తోంది. ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాల్లో దాదాపు 100మంది నామినేటెడ్ చిన్నా,పెద్దా పదవులకోసం ఆశపడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. పట్టణ, మండల టిడిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని , 3వవిడత జాబితాలో ఆత్మకూరుకు పదవులు అభించనున్నాయని తెలుస్తోంది. ఆశావహులు తదుపరి నామినేటెడ్‌పోస్టుల జాబితా ఎపుడెపుడా అని ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

### ధాన్యంకొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు

# ప్రభుత్వం శ్రీకారం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ధాన్యంకొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టగా అందులోభాగంగా ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా ధాన్యంకొనుగోలు కేంద్రాలను నిర్ధారించింది. ఆత్మకూరు మండలంలో స్థానిక సిండికేట్ రైతు సేవాసహకారసంఘం ఆధ్వర్యంలో మహిమలూరు, నువ్వురుపాడు, ఆత్మకూరు మున్సిపాలిటీ, వాసిలిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. వెన్నవాడలో ఆ గ్రామ పిఎసిఎస్ ఆధ్వర్యంలో, బట్టేపాడు పిఎసిఎస్ ఆధ్వర్యంలో బట్టేపాడు, మురుగుళ్ళ, అప్పారావుపాళెం, బోయలచిరువెళ్ళ, చెర్లోయడవల్లిల్లో ఈ కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. అనంతసాగరం మండలంలో అనంతసాగరం1, దేవరాయపల్లిబిట్1, మినగల్లు, లింగంగుంట, కొత్తపల్లి, అమానిచిరువెళ్ళ, వరికుంటపాడు, పడమటి కంభంపాడు, చిలకలమర్రి, అనంతసాగరం2 కేంద్రాలను అనంతసాగరం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయనున్నారు. చేజర్ల పిఎసిఎస్ ఆధ్వర్యంలో చేజర్ల, కోటితీర్థం, మాముడూరు, నాగులవెల్లటూరు, పాతపాడు, పెరుమాళ్ళపాడు, తిమ్మాయపాళెంలేదా పాడేరు, తూర్పుపల్లి, యనమదల, ఏటూరుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. రాజవోలు పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొండమీద కొండూరు, పెద్దబ్బీపురం, గుడిపాడు, జమ్మవరం, శ్రీకొలను, గుంపర్లపాడు, అనుమసముద్రం, రాజవోలు, చిరమనలలో కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మర్రిపాడు మండలంలోని బూదవాడ పిఎసిఎస్ ఆధ్వర్యం లో బూదవాడ, భీమవరంలలో కేంద్రాలను ఏర్పాటుచేస్తారు. సంగం మండలంలో దువ్వూరు పిఎసిఎస్ ఆధ్వర్యంలో అన్నారెడ్డిపాళెం, సిద్దీ పురం, పడమటిపాళెం, దువ్వూరులో, సంగం పిఎసిఎస్ ఆధ్వర్యంలో వంగల్లు, మర్రిపాడు, తరుణవాయి, కొరిమెర్ల, పెరమన, సంగం1, సంగం 3లలో ధాన్యాం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసేలా ప్రభుత్వం నిర్ధారించింది.

### మూన్నాళ్ళ ముచ్చటగా ప్రజలకు

## చౌకగా బియ్యం, కందిపప్పు సరఫరా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఏడునెలల క్రితం ధరలనియంత్రణలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు చౌకగా బియ్యం, కందిపప్పులను అందించేలా సరికొత్త నిర్ణయం తీసుకొంది. ఈమేరకు ఆత్మకూరులోని శ్రీ సింహాద్రిమెగాస్టోర్ వద్ద చౌకధరల సరుకుల పంపిణీని అప్పటి స్థానిక ఆర్డీవో కె.మధులత ప్రారంభించారు. ఆర్డీవో మధులత, తహశీల్దారు శివనాగిరెడ్డి, మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి, సివిల్ డిప్యుటీతహశిల్దారు తదితరులు ప్రజలకు బియ్యం, కందిపప్పులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అప్పటి ఆర్డీవో మధులత మాట్లాడుతూ రాష్ట్రంలో ధరలనియంత్రణలో భాగంగా వినియోగదారుల వ్యవహారములు, ఆహార, పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల కమీషనర్, మేనేజింగ్ డైరెక్టర్ల సమక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైస్‌మిల్లర్లు, పప్పుధాన్యాలమిల్లర్లు, హోల్‌సేల్,రిటైల్ వ్యాపారులు, అనుబంధసంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపారని పేర్కొన్నారు. దేశవాళీకందిపప్పు ఒక కెజి మార్కెట్లో 181రూపాయలుండగా వినియోగదారులకు 160రూపాయలకే అందించేలా, నాణ్యమైనస్టీమ్ బియ్యం (బిపిటిరకం)కెజి ధర మార్కెట్లో దాదాపు56రూపాయలుండగా 49రూపాయలకే అందించేలా, నాణ్యమైనరా బియ్యం కెజి మార్కెట్‌ధర 52.40రూపాయలుకాగా 48రూపాయలకే అందించేలా, ఈ బియ్యం, కందిపప్పులను ప్రత్యేక కౌంటర్లద్వారా అందించేలా నిర్ణయించారని ఆర్డీవో పేర్కొన్నారు. ఈమేరకు ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసిడిపో ఎదుట ఉన్న సింహాద్రిమెగామార్ట్‌లో వినియోగదారుల సౌకర్యార్థం శనివారం ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించామని మధులత వెల్లడించారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాగా బియ్యం నాశిరకంవి అని, కందిపప్పు ధర మార్కెట్లో ఉన్నవిధంగా ఉందంటూ క్రమీణా జనాలు వాటిని తీసుకునేందుకు ఇష్టపడలేదు. ఎవరూ రాకపోవడంతో ఈ కార్యక్రమం నిలిపివేశారు. ప్రభుత్వం ఏదేని కార్యక్రమం అమలుచేసేసమయంలో నిర్ణీత లక్ష్యాలు, నాణ్యత సక్రమంగా ఉండేలా, ప్రజలకు లాభసాటిగా, ప్రయోజనకరంగా ఉండేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అవినీతిరహిత కోవూరుకు కట్టుబడి వున్నాం

● మా మంచితనాన్ని అలుసుగా తీసుకోవద్దు ● వైసీపి నేతల తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం ● ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గంలో దశల వారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. డివైడర్ల మధ్య మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి టిడిపి కూటమి పార్టీల నాయకులు బ్రహ్మరథం పట్టారు. సభా వేదిక వరకు గ్రీన్ కార్పెట్ పరిచి మార్గ మధ్యలో పూలు వెదజల్లుతూ అభిమానం చాటుకున్నారు. తేజూడెవలపర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డివైడర్ మధ్య మొక్కల నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఓ మొక్క నాటి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాజిక సేవ కోసం నిధులు వెచ్చిస్తున్న తేజూ డెవలపర్స్‌ను ఆదర్శంగా తీసుకొని బుచ్చి పట్టణ అభివృద్ధిలో రియల్టర్లు భాగస్వాములు కావాలని కోరారు.ఎవరికి భయపడ కుండా నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు చేసుకోవాలని బుచ్చి ప్రాంత రియల్టర్లకు ఆమె సూచించారు. బుచ్చి పట్టణ వాసుల చిరకాల కలగా మిగిలిన మార్కెట్ నిర్మాణం తనకెంతో సంతోషాన్ని యిచ్చిందన్నారు. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత, వివాద రహిత కోవూరు సాధనకు కట్టుబడి వున్నానన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. లేని అవినీతిని భూతద్దంలో చూపించి విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని వైసిపి నేతలను హెచ్చరించారు. తమ మంచితనాన్ని అలుసుగా తీసుకోవద్దని హితవు పలికారు. కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూస్తుంటే సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపాలనకు అద్దం పడుతుందన్నారు. కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కమీషనర్ బాలకృష్ణ, ఎంపిడిఓ శ్రీహరి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు యారటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, తాళ్ల వైష్ణవి, రహమత్ బాషా, బెలూం మల్లారెడ్డి టిడిపి అర్బన్, రూరల్ మండల అధ్యక్షులుబత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య, రాచూరు సత్యనారాయణ, టిడిపి నాయకులు మోర్ల మురళి, ఏటూరి శివరామకృష్ణారెడ్డి, వింజం రామానాయుడు, షేక్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి సమగ్రమైన బడ్జెట్‌ను రూపొందించండి

**- కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా సమగ్రమైన నూతన బడ్జెట్‌ను రూపొందించాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులతో బడ్జెట్ రూపకల్పన సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నగరపాలక సంస్థకు బడ్జెట్ కేటాయింపులో భాగంగా అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకొని, వారి సలహాలు, సూచనలు తీసుకొని అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను రూపొందించాలని సూచించారు. నగర వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు నూతన బడ్జెట్‌లో ప్రాధాన్యత కల్పించాలని, సంక్షేమంతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధిని చూపేందుకు ప్రణాళికాబద్ధంగా బడ్జెట్‌ను పొందుపరచాలని సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్ఈ రామమోహనరావు, డీసీపీ పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, అకౌంటెంట్ పద్మజ, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# కనుల పండుగలా.. శివ పార్వతుల కల్యాణోత్సవం





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు హరనాధపురం లోని శ్రీ వరసిద్ధి వినాయక సుబ్రహ్మణ్యేశ్వర, పార్వతీ సమేత శ్రీ బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో గురువారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యుత్ దీప కాంతులతో వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఆ పార్వతీ పరమేశ్వరులే భువి నుండి దివికి దిగి వచ్చారా అన్న రీతిలో జరిగాయి.సందర్భంగా ఆ ప్రాంతం శివనామ స్మరణలతో మారుమోగింది. నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఉషా కిరణ్ దంపతులు కళ్యాణోత్సవానికి ఉభయకర్తలుగా వ్యవహరించారు. ముందుగా రిత్వికులు మహాగణపతి పూజ, పుణ్యవచనం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా విచ్చేసి తరించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ గజ వాహనంపై ఆదిదంపతులు నగరోత్సవం వైభవపేతంగా జరిగాయి.

సూర్య


విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227

## సర్వేలకు ప్రజలు సహకరించి సరైన వివరాలు తెలపండి

**- అదనపు కమిషనర్ వైఓ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో వార్డు సచివాలయ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ రకాల సర్వేలకు ప్రజలంతా సహకరించి సరైన వివరాలను తెలియజేయాలని అదనపు కమిషనర్ వైఓ నందన్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజల ఆర్థిక ప్రగతికి, మరింత మెరుగైన సంక్షేమాన్ని అందించేందుకు రూపొందించిన ఎంఎస్ఎంఈ సర్వే, పి4 సర్వే, ఆధార్ నమోదు చేసుకొని చిన్నారుల సర్వే, వర్క్ ఫ్రం హోం సర్వేల నిర్వహణలో గడపగడపకు వార్డు సచివాలయ కార్యదర్శులు సందర్శించి ప్రజలను వివరాలు అడుగుతారని, వారికి సరైన వివరాలను అందించి, సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు తోడ్పడాలని అదనపు కమిషనర్ ఆకాంక్షించారు.

**స్వర్ణ లింగేశ్వరుడి ఆలయంలో..**

## పార్వతీపరమేశ్వర కళ్యాణం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని మూలాపేట నెల్లూరు చెరువు వద్దనున్న గణేష్ ఘాట్ వద్ద గురువారం శ్రీ స్వర్ణ లింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించారు. సాయంత్రం అన్నప్రసాద వితరణ భక్తులు భారీగా పాల్గొన్నారు. అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణం వైభవంగా జరిపారు. భక్తులు స్వామి అమ్మవార్ల కళ్యాణం చూసి తరించారు. అనంతరం స్వామి అమ్మవార్ల నగరోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ మహాశివరాత్రి ఉత్సవాలు స్వర్ణ భారత్ ట్రస్ట్, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి, సింహపురి కార్తిక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పిట్టి సత్య నాగేశ్వరరావు, కార్యదర్శి పీ.సురేందర్ రెడ్డి, ముక్కాల వ్యాస్ ప్రసాద్, సింహపురి కార్తిక దీపోత్సవ సమితి ప్రధాన కార్యదర్శి భయ్యా మల్లిక, కోడూరు జయప్రద వారి ఆద్వర్యం లో వేడుకలు ఘనంగా నిర్వించారు. ఆలయం నందు సాంస్కృతిక భజనలు కోలాటాలు భక్తి గీతాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.